MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 31-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# రైతులు అధైర్యపడొద్దు

- తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి, కలెక్టర్ ఆదర్శ్ సురభి
- తాలు, తరుగు పేరుతో ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవు
- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**వీపనగండ్ల (క్రైమ్ మిర్రర్):** వర్షాల వల్ల తడిసి న ధాన్యం కొనుగోలు చేయడం జ రుగుతుందని రైతులు అధైర్య పడా ల్సిన అవసరం లేదని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రైతులకు భరో సానిచ్చారు. శుక్రవారం మంత్రి, క లెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి వీపన గండ్ల మండల కేంద్రం కేతేపల్లి శి వారులో ఉన్న ?ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసి న ధాన్యాన్ని ఆయన నిశితంగా పరి శీలించారు. క్షేత్ర స్థాయిలో ఉన్న రై తులతో నేరుగా మాట్లాడి వారి ఇ బ్బందులను అడిగి తెలుసుకున్నా రు. ప్రధానంగా లారీల కొరత సమ స్య ఉందని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని ఇ సుక, ఫ్యాక్టరీల కోసం వినియోగించే లారీలన్నంటినీ పట్టుకుని ధాన్యం తరలించడానికే తీసుకురావాలని ఆ దేశించారు. ముందుగానే వీపనగం డ్ల, పాన్‌గల్

మిగతా 2లో

# హైవేపై పల్టీ కొట్టిన కారు.. కానిస్టేబుల్ మృతి..!

ఖమ్మం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన కానిస్టేబుల్ మృతి చెందాడు. గ్రీన్ ఫీల్డ్ హైవేపై ఐరన్ రెయిలింగ్‌ను కారు ఢీకొని పల్టీ కొట్టిన ఘటనలో జస్వంత్(36) అనే కానిస్టేబుల్ మరణించాడు. కుటుంబంతో కలిసి కారులో అన్నవరం వెళ్లి తిరిగి హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.హైదరాబాద్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జస్వంత్ కుటుంబంతో కలిసి ఏపీలోని అన్నవరం వెళ్లాడు. దర్శనం అయ్యాక తిరిగి హైదరాబాద్ వస్తుండా ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని గ్రీన్ ఫీల్డ్ హైవేపై ఐరన్ రెయిలింగ్‌ను వీరు కారు ఢీకొట్టి.. పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో జస్వంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి భార్య, కూతురు, కుమారుడు ప్రాణాలతో బయటపడ్డారు.

# జనహృదయ నేత జన్మదిన వేడుకలు..!!

7లో



- సూరారం గ్రామంలో ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు
- సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన నేతకు జన్మదిన శుభాకాంక్షలు
- అభిమానుల ప్రేమాభిమానాల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు
- ప్రజా సేవలో మరిన్ని మైలురాళ్లు చేరుకోవాలని కోరిన పార్టీ శ్రేణులు



# గ్రేటర్ @ 39.3

గ్రేటర్‌లో ఎండలు మండుతున్నాయి. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 39.3 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 28.7 డిగ్రీలు, గాలిలో తేమ 36శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి దాటి అధికంగా నమోదవుతుండడంతో ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. అయితే మరో రెండు మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు కొంత తగ్గుముఖం పట్టే అవకాశాలున్నట్లు అధికారులు తెలిపారు.

# ఎబోలా వైరస్ పై గ్రేటర్‌లో అలర్ట్




ఆఫ్రికా దేశాలను వణికిస్తున్న ఎబోలా వైరస్‌తో కేంద్ర ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఎబోలా వైరస్ మన దేశంలోగాని, రాష్ట్రంలోగాని వచ్చే అవకాశాలు పెద్దగా లేవని, అయితే ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికుల ద్వారా వైరస్ వ్యాప్తి చెందే అవకాశాలున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ మార్గదర్శకాల ప్రకారం శంషాబాద్ విమానాశ్రయంలో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. ముందస్తు చర్యగా గాంధీ దవాఖానలో 25పడకల సామర్థ్యంతో ఎబోలా నోడల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు గాంధీ సూపరింటెండెంట్ డా.వాణి వెల్లడించారు. గాంధీ దవాఖానలో ఏర్పాటు చేసిన ఎబోలా స్టేట్ నోడల్ సెంటర్‌ను నేషనల్ సెంటర్ ఫర్ డిజీస్ కంట్రోల్ సెంట్రల్ కమిటీకి చెందిన ముగ్గురు అధికారుల బృందం శుక్రవారం సందర్శించింది. ఆస్పత్రి ప్రధాన భవనం ఏడో అంతస్తులో 8 గదుల్లో 25 పడకలతో నోడల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని సూపరింటెండెంట్ డా.వాణి వివరించారు. అనంతరం సెంట్రల్ కమిటీ ప్రతినిధులు ఎన్‌సీడీసీ జాయింట్ డైరెక్టర్ డా.ప్రవీణ్ మాదల, బీబీనగర్ ఎయిమ్స్ మైక్రోబయోలజిస్ట్ డా.రాహుల్ గార్డ్, ఎస్ఆర్‌డీ వరుణ్‌లు గాంధీ సూపరింటెండెంట్ ప్రొ.వాణి, ఎబలా స్టేట్ నోడల్ అధికారి ప్రొ.సునీల్ కుమార్, జనరల్ మెడిసిన్ అసోషియేట్ ప్రొఫెసర్ వంశీకృష్ణతో కలిసి ప్రత్యేకంగా సమావేశమయ్యారు.



# పదవీ విరమణ ఉద్యోగానికి ముగింపు మాత్రమే

**సిబ్బంది వీడ్కోలు సభలో సైబరాబాద్ సీపీ రమేశ్**

పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి మాత్రమే ముగింపు అని, సేవా భావానికి కాదని, అది నిరంతరం కొనసాగాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన వీడ్కోలు సభలో పదవీ విరమణ పొందిన 12 మంది పోలీసు సిబ్బందిని కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి పెన్షన్ పత్రాలు అందజేసి, ఆత్మీయ వీడోలు పలికారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో పని చేసిన రిటైర్డ్ సిబ్బంది సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. పోలీస్ ఉద్యోగం కేవలం వృత్తి మాత్రమే కాకుండా సమాజానికి సేవ చేసే గొప్ప బాధ్యత అని, దానిని సమర్థవంతంగా నిర్వహించడంలో కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ముఖ్యమన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. తమ అనుభవాలను యువ పోలీసు సిబ్బందితో పంచుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన వారిలో అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) ఎం.ఫజ్లూర్ రెహమాన్, షాద్ నగర్ ఎస్ఐ జి.రామ్ చందర్, చందానగర్ ఎస్ఐ ఎం. నరసింహారెడ్డి, జీనోమ్ వ్యాలీ ఏఎస్ఐ కమల్ గౌరీ సయ్యద్, అత్తాపూర్ ఏఎస్ఐ ఎం.డి.సర్దార్ బేగ్, మియాపూర్ ఏఎస్ఐ ఎం.నారాయణ, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ కు చెందిన ఏఆర్ ఎస్ఐలు ఎస్.నాగభూషణం, బి.రమేష్, ఎం.సుధాకర్‌రెడ్డి, పి.లక్ష్మయ్య, బాలానగర్ హెడ్ కానిస్టేబుల్ పి. హుస్సేన్ పీరా, శంషాబాద్ హెడ్ కానిస్టేబుల్ జనార్దన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి.అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యంరెడ్డి, వుమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సీఏవో వెంకట్‌రెడ్డి, పోలీస్ సహకార సంఘం ఇన్‌చార్జి జి.మల్లేశం తదితర అధికారులు పాల్గొన్నారు.

**మల్కాజిగిరి కమిషనరేట్‌లో....**

మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆరుగురు పోలీసు అధికారులు శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో మల్కాజిగిరి పోలీసు కమిషనర్ సుమతి పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ సుమతి మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ పోలీసు శాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో సేవలందించడం అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో భాగంగా కుటుంబాలకు దూరంగా ఉన్న పోలీసులు సిబ్బంది పదవీ విరమణ తరువాత విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పదవీ విరమణ పొందిన వారిలో కె.కరుణసాగర్ (ఏసీపీ క్రైమ్స్), పి.బాలరాజు (ఎస్ఐ, కంట్రోల్ రూమ్), ఎస్ఐ టి.ప్రభాకర్, ఏఎస్ఐ మహ్మద్ అలీ, ఏఆర్ఎస్ఐ ఎం.అంజిరెడ్డి, ఏఆర్ కానిస్టేబుల్ జి.నరేందర్‌రెడ్డిలు ఉన్నారు.



## బిక్షాటన చేస్తు వివోఏల నిరసన

**13వ రోజుకు చేరిన వివోఏల సమ్మె**

**ఆత్మకూరు(ఎం),క్రైమ్ మిర్రర్/మే30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో వివోఏలు తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కారం చేయాలని కోరుతూ మహిళ సమాఖ్య కార్యాలయం ఎదుట వివోఏలు చేస్తున్న సమ్మె రిలే నిరాహార దీక్షలు పదమూడు రోజులకు చేరాయి.శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం,మండల పరిషత్ కార్యాలయం,మండల సమాఖ్య కార్యాలయంతో పాటు మండల కేంద్రంలో భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సంధర్భంగా వివోఏ జేఏసి జిల్లా అధ్యక్షురాలు మెలుగురి శిరీష మాట్లాడుతూ వివోలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు ఇరవై వేలు ఇవ్వాలని,ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వం,అధికారులు తక్షణమే వివోఏల న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివోఏ జేఏసి నాయకులు తవిటి స్వప్న, తుమ్మల సరిత, కడారి నిర్మల, బూడిద సుచరిత,ఉప్పల విజయ,మర్యాల నాగభూషణం, కొరకొప్పుల సుధాకర్, వేములకొండ శ్రీనివాస్,పోలేపాక భాగ్యమ్మ,ఎం విజయలక్ష్మి, కానుకుంట్ల శ్రీనివాస్,మేడి రామ్ లక్ష్మణ్, కాన్ రాజు నాగరాణి, కాసాని ధనమ్మ, పి వనిత, కే మౌనిక, ఎం ప్రమీల, పాశం శ్యామల, భూషి ఉపేంద్ర పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 50వ, ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను మండలంలోని 25 పంచాయతీలలోని వాడ వాడలా ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ధీగొండ కాంతారావు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.1977 సెప్టెంబర్ 21న సంఘం ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు ఎన్నో పోరాటాల నేపధ్యంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని అన్నారు. మండలంలోని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల వేడుకలను సంఘం వ్యవస్థాపకులు జెబి.రాజు, రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్. ఐలయ్యల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 21న హైదరాబాదులో జరిగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు గ్రామ, మండల, జిల్లాల నుండి అధిక సంఖ్యలో కులమతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కులాలు, అంబేద్కర్ వాదులు, మేధావులు, శ్రేయోభిలాషులు, సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు హాజరై గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు.



# మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు





**- కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు..భక్తులకు మజ్జిగ పంపిణీ**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఐటీ, భారీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని కాళేశ్వరంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం శ్రీ ముక్తీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఉదయం ఆలయానికి చేరుకున్న నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మంత్రి శ్రీధర్ బాబు ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని దేవుడిని వేడుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి మరింత ఫలించాలని ఆకాంక్షించారు. అనంతరం జన్మదిన వేడుకల సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు చల్లని మజ్జిగ అందజేసి సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి భక్తుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో, రాష్ట్ర అభివృద్ధిలో మంత్రి శ్రీధర్ బాబు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# క్యాతనపల్లి అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

**రూ.11.60 లక్షలతో నాలుగు ప్రతిపాదనలకు గ్రీన్‌సిగ్నల్**

**కోతుల నివారణ,పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి**

**నాలుగు కొత్త స్వచ్ఛ ఆటోలను ప్రారంభించిన చైర్ పర్సన్ సంధ్యారాణి**



**రామకృష్ణాపూర్ మే 30 క్రైమ్ మిర్రర్:** మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి,పారిశుద్ధ్య పనుల నిర్వహణకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. శనివారం పురపాలక సంఘ కార్యాలయంలో చైర్‌పర్సన్ డాక్టర్ గొడిసెల సంధ్యారాణి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాలుగు అంశాలతో కూడిన ఎజెండాను రెవెన్యూ అధికారి కె. సతీష్ సభ్యులకు వివరించగా, కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.పట్టణంలో కోతుల బెడద నివారణకు రూ.5 లక్షల అంచనా వ్యయంతో చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.నీటి సరఫరా,వీధి దీపాల అత్యవసర మరమ్మతులు, అవసరమైన సామగ్రి కొనుగోలుకు రూ.60 వేల నిధులను మంజూరు చేశారు.రహదారుల వెంట పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు, ఇతర పారిశుద్ధ్య పనుల కోసం రెండు జేసీబీలను అద్దెకు తీసుకునేందుకు రూ.2 లక్షల వ్యయానికి ఆమోదం తెలిపారు.అలాగే పట్టణ పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు రెండు నెలల పాటు రెండు ట్రాక్టర్లు, ఆరుగురు కార్మికులు, ఇద్దరు డ్రైవర్లను అద్దె ప్రాతిపదికన నియమించేందుకు రూ.4 లక్షల వ్యయాన్ని కౌన్సిల్ ఆమోదించింది.ఈ సందర్భంగా మున్సిపాలిటీ నిధులతో కొనుగోలు చేసిన నాలుగు కొత్త స్వచ్ఛ ఆటోలను చైర్‌పర్సన్ సంధ్యారాణి, కౌన్సిలర్లు ప్రారంభించారు.సమావేశంలో కమిషనర్ ఏ. మారుతి ప్రసాద్,వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత,డీఈ ఎం. సుమతి,ఎంఏఈ జి.ఆశ్రిత్, కౌన్సిల్ సభ్యులు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు 56 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో సిఐటియు జెండా ను సిఐటి వలిగొండ మండల కన్వీనర్ తుర్కపల్లి సురేందర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ 1970 లో ఏర్పడిన ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూ కార్మికులకు అండదండగా నిలుస్తుంది అని అన్నారు.దేశంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం విస్మరించి పెట్టుబడిదారి వర్గాలకు కొమ్ముకాస్తున్నాయని అని అన్నారు. కేంద్రంలోని ప్రభుత్వం తీసుకు వచ్చిన లేబర్ కోడ్లను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా పాటించడమే దీనికి నిదర్శనమని విమర్శించారు.ఈ లేబర్ కోడ్ లు రద్దు అయ్యే వరకు సిఐటియుగా అనేక పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గతంలో మన దేశాన్ని బ్రిటిష్ వాళ్ళు 200 సంవత్సరాలు పరిపాలించి దేశ సంపదను కార్మికుల శ్రమను శ్రమ శక్తిని దోచుకుని వెళ్లారని వారు వెళ్లిన తర్వాత భూస్వాములు వందల సంవత్సరాలు పరిపాలించారని ఇప్పుడుభూస్వాముల స్థానంలోపెట్టుబడిదారులుకొనసాగుతున్నారని ఆనాటి నుండి నేటి వరకు దశాబ్దాల కాలం గడిచినప్పటికీ కార్మికుల శ్రమ దోచుకునే వారే ఉన్నారని కార్మికులకు సంక్షేమం చేసిన వారు లేరని కార్మిక రాజ్యం వచ్చేవరకు కార్మికులు నిరంతరం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.అనంతరం సిఐటి యు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో హమాలి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జర్నీ జంగయ్య గాడి పెల్లి నరసింహ,ఐటి పాముల వెంకటేశం ఇప్పుడు వెంకటేశం నరసింహ ఇస్తారి రాములు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్



# పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సైకిల్ యాత్ర





## జూన్ 2వ తేదీనా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఉంటే అధికారులపై చర్యలు తప్పవు- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆత్మకూరు(ఎం),క్రైమ్ మిర్రర్, మే30:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ కేంద్రం నుండి తుర్కపల్లి మండల కేంద్రం వరకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా సైకిల్ యాత్ర చేపట్టారు. ప్రజలపై పెరుగుతున్న ఇంధన భారం తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండలం పరిధిలోని మల్లాపూర్, దత్తాయిపల్లి, వెంకటాపురం గ్రామాల మీదుగా తుర్కపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వలు అధికంగా ఉండటం, లారీల సమస్య, రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని, జూన్ 2వ తేదీ వరకు ఏ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కనిపిస్తే అధికారులపై చర్యలు తప్పవన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదేశించారు. వెంటనే లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని గోదాములకు తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే హమాలీ కార్మికులను ఇతర ప్రాంతాల నుండి తుర్కపల్లి మండలానికి తరలించి ధాన్యం లోడింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. అనంతరం దత్తాయిపల్లి నుండి వెంకటాపురం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే అక్కడ మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్‌కు నాలుగు నుండి ఐదు చోట్ల లీకేజీలు ఉన్న విషయాన్ని గుర్తించారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కతో ఫోన్‌లో మాట్లాడి సమస్య తీవ్రతను వివరించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా,వృధా అవుతున్న నీటిని అరికట్టేందుకు, వెంటనే మరమ్మతుల పనులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి సీతక్క తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పర్యటన సందర్భంగా ప్రజలు తమ గ్రామాలలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.





# అన్నదాతకు వెన్నుపోటుగా ఉన్నది వరి మద్దతు ధర

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్

**ఆత్మకూరు(ఎం),క్రైమ్ మిర్రర్ మే 30:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వరి మద్దతు ధరను తక్షణమే ఉపసంహరించుకొని 3500 గా ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ డిమాండ్ చేశారు. ఆత్మకూరు మండలంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎంఎస్పి మద్దతు ధరల పత్రాలను దగ్ధం చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో ఒక కోటి 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు పండిస్తే కేంద్ర ప్రభుత్వం కేవలం 53 లక్షలు మాత్రమే కొనుగోలు చేస్తామనడం ప్రైవేట్ దళారి దోపిడీ ప్రోత్సహించే విధంగా ఉందని ఆవేదన వ్యక్తపరిచారు. ఏ2ంట.శ్రీం50% చొప్పున ఉన్న ఎంఎస్పి కారణంగా రైతులు 20 పంటలపై 3 లక్షల కోట్లు నష్టపోయారు. కొనుగోలు వ్యవస్థ లేకపోవడం వల్ల వాస్తవ నష్టాలు దీనికి అనేక రేట్లు ఎక్కువగా ఉన్నాయి. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ఎరువుల ఫర్టిలైజర్ల ధరలు పెంచి మరోవైపు నామమాత్రపు మద్దతు లేకుండా చేయడం దారుణం అన్నారు. తక్షణమే రైతులకు 3500 మద్దతు ధర ప్రకటించాలని లేనిచో దేశవ్యాప్తంగా 500 రైతు సంఘాలను ఐక్యం చేసి కేంద్ర ప్రభుత్వంపై పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఆత్మకూరు(ఎం) మండల కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి,రచ్చ గోవర్ధన్,వేముల బిక్షం,రాసమల్ల సత్తయ్య,మజ్జిగ రామ నరసయ్య,జి స్వామి,బి మల్లయ్య,రాగిరి రాములమ్మ, తవిటి లక్ష్మమ్మ,కందడి సరోజన, తదితరులు ఉన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యకమంలో బాగంగా వలిగొండ 7 వ అంగన్వాడి సెంటర్లో అమ్యమాట,అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడికి 30 నెలలు నిండిన పిల్లలను కొత్తగా నమోదు చేసుకోవడం జరిగింది. 5సంవత్సరాలు నిండిన పిల్లలకు ప్రీస్కూల్ సర్టిఫికేట్ వారి తల్లిదండ్రుల సమక్షంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యకుమానికి ప్రీస్కుల్ పిల్లలు తల్లులు, గర్భికాలు,బాలింతలు ఇతర తల్లులు మరియు సెక్టారు సుపర్ వైజర్ గోదా ధనమ్మ అంగన్వాడి టీచర్ నాగమణి స్కూల్ పిల్లలు హాజరు కావడం జరిగింది.



# మండే ఎండలకు అల్లాడుతున్న మూగజీవాలు.. పట్టించుకోని అధికార యంత్రాంగం



**క్రైమ్ మిర్రర్ పాలేరు:** రాష్ట్ర వ్యాప్తంగా భానుడు నిప్పులు కురిపిస్తున్న నేపథ్యంలో మూగజీవాలు నీటి కోసం అల్లాడిపోతున్నాయి. భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోవడం, వాగులు-వంకలు, ఏర్లు, రిజర్వాయర్లు ఎండిపోవడంతో పశువులు, పక్షులు, వన్యప్రాణులు దాహార్తితో విలవిల్లాడుతున్నాయి. నీళ్ల కోసం పడరాని పాట్లు పడుతూ అక్కడక్కడే మృత్యువాత పడుతున్న దృశ్యాలు కలచివేస్తున్నాయి. నీటి దాహానికి తాళలేక ప్రమాదకరమైన వన్యప్రాణులు సైతం గ్రామాల్లోకి వస్తున్నాయి. దీనివల్ల పలు జిల్లాలలో మనుషులకు ప్రాణహాని జరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తీవ్ర నీటి ఎద్దడి ఇలాగే కొనసాగితే అరుదుగా కనిపించే పిచ్చుకలు, గద్దలు, కాకులు, కొంగలు లాంటివి భవిష్యత్ తరాలకు పుస్తకాల్లోనే మిగిలిపోతాయని, ప్రత్యక్షంగా చూడలేమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలను చూసి భయపడే జంతువులు సైతం దాహంతో గ్రామాలపై పంజా విసురుతూ నీటిని తాగుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం మేలుకొని పొలాల్లో, అడవుల్లో, గ్రామాల్లో నీటి తొట్లను యుద్ధప్రాతిపదికన నిర్మించి, నీటి సౌకర్యం కల్పించి మూగజీవాలను కాపాడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

**ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బలోపేతానికి సమగ్ర చర్యలు**

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం**

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

**మంత్రి దామోదర రాజనర్సింహ**



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ మే 30:** రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మైనర్, మేజర్ మరమ్మత్తులు చేపట్టడంతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణం, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణం, పాఠశాల భవనాలకు ఆకర్షణీయమైన రంగులు వేయడం వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాలలను విద్యార్థులు చూసిన వెంటనే చదువుపై ఆసక్తి పెరిగేలా, పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలురు, బాలికల వసతి గృహాల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా బాలికల వసతి గృహాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ భద్రత, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలు మరియు ఇతర అవసరమైన వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బుధేరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియం ప్రారంభానికి సంబంధించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని మంత్రి ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో విద్యాసంస్థలు, వసతి గృహాలు కీలక పాత్ర పోషిస్తున్నందున సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, సంబంధిత శాఖల అధికారులు, ఆర్సీవోలు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, టిజిఈడబ్ల్యు ఐడిసి ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలి



**రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి**

**వారం రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేయాలి: మంత్రి దామోదర రాజనర్సింహ**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 30:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వారం రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులతో మంత్రి ధాన్యం కొనుగోలు పురోగతి పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం ఎంత మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చింది, ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, ఎంత మేర రైస్ మిల్లులకు తరలించారు, రైతుల ఖాతాల్లో కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో జమ అవుతున్నాయా అనే అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాల లభ్యత, రవాణా ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు అన్ని విధాల సహకరించాలని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, సబ్ కలెక్టర్ ఉమాహారతి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం.....

**చందానగర్ క్రైమ్ మిర్రర్ :** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు అభినందనీయం మని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తిలిపారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 186వ వారం అన్న ప్రసాదం హోప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ప్రజలకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుంది అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చూసుకుంటున్నారని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను స్థానిక ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సేవలకు ఘన వీడ్కోలు

**మందమర్రి, మే 30 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి సంస్థ మందమర్రి ఏరియాలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన డిప్యూటీ ఎస్ఎస్‌వో (సర్వే) ఎ. ప్రసాద్‌రావు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ (స్పెషల్ గ్రేడ్) ఎం.ఎస్. అనంతలక్ష్మిలకు శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మందమర్రిలోని ఇల్లందు క్లబ్‌లో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ వారిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. సంస్థ అభివృద్ధికి వారు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతర జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జీఎంకు ఎస్‌వో జి.ఎల్. ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్) సీహెచ్. అశోక్, జీఎం కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## పల్లెర్ల గ్రామంలో బేటీ బచావో బేటీ పడావో ప్రచార కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం),క్రైమ్ మిర్రర్/మే 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో బేటీ బచావో బేటీ పడావో ప్రచార కార్యక్రమం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా శిశు సంక్షేమ మహిళా సాధికారిక కేంద్రం సంయుక్త నిర్వహణలో తెలంగాణ సాంస్కృత సారథి కళాకారుల చేత బాలల బాలికల రక్షణ విద్య వ్యాప్తి ప్రత్యేక అవగాహన సభ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లెర్ల సర్పంచ్ తండా మంజుల నరసింహ గౌడ్, వార్డ్ మెంబర్ సభ్యులు, అంగన్వాడి టీచర్ మేడి మాధవి, కళాకారుల లీడర్ ఎర్రచరణ్ రాజ్,శంకర్,కృష్ణ,కిట్టు, పరంజ్యోతి మరియు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## బదిలీపై వెళుతున్న కార్యదర్శి కి వీడ్కోలు

**కోదాడ మే 30 క్రైమ్ మిర్రర్ :** కోదాడ,మే 30: బదిలీపై వెళ్తున్న కార్యదర్శి కి వీడ్కోలు పలికిన గ్రామ సర్పంచి, పాలకమండలి. మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి అవినాష్ బదిలీపై ఎస్ ఆత్మకూరు మండలానికి వెళుతున్న సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచి లిక్కి గురవమ్మ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యదర్శిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి లిక్కి గురవమ్మ వెంకటయ్య మాట్లాడుతూ బదిలీపై వెళుతున్న గ్రామ కార్యదర్శి అవినాష్ ను గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రజలు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఘనంగా సన్మానించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికి శాలువాలతో సత్కరించారు. అలాగే కార్యదర్శి అవినాష్ మాట్లాడుతూ తొగర్రాయి గ్రామపంచాయతీ ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందించారని ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధిలో చేయూతనందించారని తెలిపారు. గ్రామ ప్రజల మంచితనాన్ని మర్చిపోలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమరబోయిన ఉమామహేశ్వరి శ్రీను, దేవాలయ కమిటీ చైర్మన్ పైడిమర్రి సరస్వతి మదన్మోహన్, జిల్లా పార్టీ కార్యదర్శి పులి సులోచన రావు, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, మాజీ సర్పంచి దొంగల లక్ష్మీనారాయణ, పల్లె శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షులు వెంకటేష్, వెంకయ్య, యాలాద్రి, పుల్లయ్య, ధనమూర్తి, వార్డ్ నెంబర్లు పుణ్యవతి వీరయ్య, నరేష్, స్రవంతి, కొండలు, కిషోర్, వినోద్ కుమార్, మునగ మధు, రామారావు ప్రజలు పాల్గొన్నారు.



# ఖమ్మంలో ప్రారంభమైన భారతదేశపు అతిపెద్ద ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీ స్టోర్ 'లాడియా' ఏడో షోరూమ్





**ఖమ్మంలో నూతన స్టోర్‌ను ప్రముఖ నటి నేహా శెట్టి తో అట్టహాసంగా ప్రారంభోత్సవ కార్యక్రమం**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీ రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్న లాడియా సంస్థ ఖమ్మంలో తన ఏడో స్టోర్‌ను ఘనంగా ప్రారంభించింది. "డైమండ్స్ అందరికీ" అనే లక్ష్యంతో, వినూత్నత, విశ్వసనీయత మరియు కస్టమర్-ఫస్ట్ విధానంతో ముందుకు సాగుతున్న లాడియా ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీ ప్రపంచాన్ని కొత్త దిశగా తీసుకెళ్తోంది. ఖమ్మంలో నూతన స్టోర్‌ను ప్రముఖ నటి నేహా శెట్టి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన లాడియా డైరెక్టర్ అఖిల్ వేములూరి మాట్లాడుతూ "ల్యాబ్-గ్రోన్ డైమండ్ రంగంలో భారత్ విశేష పురోగతి సాధించింది. ఈ రంగంలో మరిన్ని వినూత్న ఆలోచనలను అందిస్తూ ఆ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి లాడియా కట్టుబడి ఉంది. తెలంగాణలోని ప్రముఖ జ్యువెలరీ కేంద్రం ఖమ్మంలో మా ఏడో స్టోర్‌ను ప్రారంభించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది" అని తెలిపారు. ల్యాబ్-గ్రోన్ డైమండ్లు పేరుకు తగ్గట్టుగానే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నైపుణ్యం కలిగిన శాస్త్రవేత్తలు ఇంజనీర్లు ప్రయోగశాలల్లో తయారు చేస్తారు. ఇవి సహజ వజ్రాల మాదిరిగానే రిఫ్రాక్టివ్ ఇండెక్స్ ఆప్టికల్ లక్షణాలను కలిగి ఉంటాయి. సహజ వజ్రాలకు ఉపయోగించే అదే కలర్ క్లారిటీ ప్రమాణాలతో వీటిని కూడా గ్రేడ్ చేస్తారు. లాడియాలో బంగారు ఆభరణాలతో రూపొందించిన డైమండ్స్ మరియు సాలిటైర్స్ విస్తృత శ్రేణిలో అందుబాటులో ఉన్నాయి. హారాలు, వడ్డాణాలు, నెక్లెస్‌లు, గాజులు, పెండెంట్లు, బ్రేస్‌లెట్లు, చెవిపోగులు, జుంకాలు, ఉంగరాలు మరియు ప్రత్యేక ల్యాబ్-గ్రోన్ పోల్కీలు వినియోగదారులకు లభ్యమవుతాయి. అలాగే లాడియా ప్రత్యేక కస్టమైజేషన్ సదుపాయాన్ని అందిస్తోంది. వినియోగదారులు తమకు నచ్చిన డిజైన్‌ను స్వయంగా రూపొందించుకోవచ్చు. ఆభరణం రూపకల్పన ప్రక్రియలో ప్రతి దశలో భాగస్వామ్యం కావచ్చు. అంతేకాకుండా, డైమండ్ గ్రేడింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన IGI (International Gemological Institute) నుంచి ధృవీకరణ పత్రాలు కూడా అందిస్తారు. లాడియా సంస్థ 24 క్యారెట్ల పాత బంగారంపై ఫుల్ వాల్యూ గోల్డ్ ఎక్స్చేంజ్ సదుపాయాన్ని కూడా కల్పిస్తోంది. పాత బంగారాన్ని ఇచ్చి నూతన డిజైన్ల జ్యువెలరీని పొందవచ్చు.

డైమండ్ ధరలు ప్రతి క్యారెట్‌కు రూ.24,999 (ఈ ఎఫ్-వివిఎస్) నుంచి ప్రారంభమవుతాయి. విభిన్నమైన ప్రత్యేక కలెక్షన్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. ప్రారంభోత్సవం సందర్భంగా లాడియా ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. 2026 మే 30 నుంచి జూన్ 14 వరకు:

**సాలిటైర్ డైమండ్స్‌పై ఫ్లాట్ 25% డిస్కౌంట్**

డైమండ్స్ మరియు మేకింగ్ ఛార్జీలపై ఫ్లాట్ 15% డిస్కౌంట్

**జీరో వేస్టేజ్ ఆఫర్**

ఈ ప్రత్యేక ఆఫర్లతో ఖమ్మం ప్రజలకు అత్యుత్తమ ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీని మరింత అందుబాటు ధరల్లో అందించనున్నట్లు లాడియా సంస్థ వెల్లడించింది.



## రైతులు అధైర్యపడొద్దు

పరిధిలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని తడిచిన ధాన్యాన్ని వెంట నే బాయిల్ మిల్లులకు తరలించాల ని ఆదేశించారు. వర్షాల వల్ల ధా న్యం తడిసినప్పటికీ రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని జిల్లా అధికారుల పర్యవేక్షణలో తడిసిన ధాన్యాన్ని సైతం గోదాములకు తర లిస్తున్నామని మంత్రి వెల్లడించారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చా రు. కేతేపల్లి శివారులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి కొనుగోలు ప్రక్రియ ఆలస్యం చేయడంపై నిర్వాహకులపై మండి పడ్డారు. తాలు, తరుగు పేరుతో రై తులను మోసం చేసేందుకు ప్రయ త్నం చేస్తే ఎవరిపైనైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. వీపన గండ్లలో ధాన్యం దించుకోవడానికి అనుకూలంగా ఉన్న గోదాముకు వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ వినో ద్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్‌సాగర్, జిల్లా పౌరస రఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, ప్రజాప్రతినిదులు ఉన్నారు.

# జనహృదయ నేత జన్మదిన వేడుకలు..!!

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, భారీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి మంత్రి శ్రీధర్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన అందిస్తున్న సేవలు మరింత విస్తరించాలని, ఆయురారోగ్యాలతో నిండి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. మంత్రి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ఐటీ, పారిశ్రామిక రంగాల్లో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడిగా ఆయనకు మంచి పేరు ఉందన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా పార్టీ నాయకులు పరస్పరం స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు కూడా కార్యక్రమంలో పాల్గొని మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ శంకరమ్మ, ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న, మాజీ సర్పంచ్ చల్ల రాజిరెడ్డి, కాటారం మార్కెట్



కమిటీ డైరెక్టర్ ములకల శ్రీనివాస్, వార్డు మెంబర్ లు సంధ్య, చల్ల మహేష్, మరియూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చినోళ్ళ రాములు, రత్న మహేష్ రెడ్డి, ఎల్లంకి రవీందర్, నాగుల బాపురెడ్డి, చల్ల మహేష్, దాసరి సాగర్, బండం నరేష్, మడక చంద్రయ్య, తిరుపతి రెడ్డి, రామన్న, జిల్లెల్ల నాగరాజు, తుడిచెర్ల దుర్గయ్య, దామరకుంట సమ్మయ్య, చల్ల రమేష్, ఓడేటి రవీందర్, బండం రమేష్, రత్న రాజిరెడ్డి, నలుమాసుల రామ్మూర్తి, చల్ల కిరణ్, చల్ల మోహన్ రెడ్డి, చల్ల శ్రీనివాస్, కావిడి రాజేశం, లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మరెన్నో జన్మదిన వేడుకలను ప్రజల ఆశీస్సులతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

# వరికొయ్యలు కాల్చకుండా పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత

**:వరి కొయ్యలు కాల్చితే 5000 నుండి 25000 వరకు జరిమానా**

**ఎస్సై గోపాల్ రెడ్డి**

**కోదాడ మే 30 క్రైమ్ మిర్రర్ :** కోదాడ: రైతులు వరి పంట కోసిన తర్వాత పొలం పై ఉన్న వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని, అందువల్ల ఎవరు వరి కొయ్యలను తగలబెట్టవద్దని సర్పంచి మందుల నాగయ్య, రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి, ఏవో రజిని అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో వరి కొయ్యలను తగలబెట్టకుండా రైతులకు అవగాహన కార్యక్రమని వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచి మందుల నాగయ్య రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ వరికోయ్యలు తగలబెడితే భూమి సారవంతం కోల్పోతుందని, అనంతరం దుక్కి దున్నినప్పటికీ గుల్లగా మారదని, దీనివల్ల పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. సాంద్రత పెంచుకునేందుకు అధిక ఎరువులు వాడాల్సి వస్తుందని ఆ భారం కూడా రైతుల పైన పడుతుందని తెలిపారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు, రహదారులపై వెళ్లే వాహనదారులకు కూడా ఇబ్బందులు వస్తాయని, వరి కొయ్యల వల్ల పక్కన ఉన్న చెట్లు, ఇతర విలువైన వస్తువులు పరికరాలు తగలబడే అవకాశం ఉందని, వీటన్నిటిని



దృష్టిలో ఉంచుకొని రైతులు ఎట్టి పరిస్థితులలో వరి కోయ్యలను తగలబెట్ట వద్దన్నారు. రైతులు వరికొయ్యలను తగలబెట్టకుండా ఉండేందుకుగాను వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వరి కొయ్యలు తగలబెట్టడం వలన ప్రమాదాలు సంభవించినప్పుడు బాధ్యులపై చట్టపరమైన చర్యలతో పాటు 5000 వేల నుండి 25000 వేల వరకు జరిమానా విధిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఏవో రజిని, ఏఈఓ సల్మా, గ్రామ ఉపసర్పంచ్ ఈర్ల జై సింహా రెడ్డి, గుడిబండ గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి, రైతులు ఈర్ల నరసింహారెడ్డి, ప్రసాద్ రెడ్డి, మాదాసి నాగరాజు, ఇస్కాకు, సోమపంగు శ్రీను, పున్నయ్య, పసుపులేటి గురవయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది ఆశాలు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# దోపిడీ కేసులో నిందితుల అరెస్ట్

జగద్గిరిగుట్ట, మే 30: దోపిడీకి పాల్పడి మహిళ గొలుసు లాక్కెళిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం కుత్బుల్లాపూర్ డీసీపీ కోటిరెడ్డి వివరాలు వెల్లడించారు. ఈనెల 26న శ్రీలత అనే మహిళ కుత్బుల్లాపూర్ బీరప్పనగర్‌లో మార్నింగ్ వాక్ చేస్తోంది. మున్సిపల్ ఆఫీసు దగ్గరలో వెనుకనుంచి ఆటోలో వచ్చిన కొందరు దుండగులు ఆమెపై దాడి చేసి, బాధితురాలి మెడలోని రెండుతులాల బంగారు గొలుసు, సెల్‌ఫోన్ లాక్కుని పరారయ్యారు. ఆమె ఫిర్యాదుతో పోలీసులు సీసీటీవీ, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేశారు. నిందితులు జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధి ఎల్లమ్మబండ సిక్కుబస్తీకి చెందిన వారిగా గుర్తించారు. ఎలమ్మబండలో ఆటో రిక్షా చోరీచేసి ఆపై బంగారు గొలుసు




లాకెళ్లారు. పాతనేరస్తులైన వీరు కేపీహెచ్‌బీ, దుండిగల్, కుత్బుల్లాపూర్, చింతల్, హెచ్ఎంటీ అటవీ ప్రాంతాల్లో దోపిడీలు, చైన్‌స్నాచింగ్‌కు పాల్పడేవారు. వెల్డింగ్ పనులు చేసేవీరు మత్తు పదార్థాలకు బానిసై నేరాలకు పాల్పడుతున్నట్లు డీసీపీ తెలిపారు. కేసులో నిందితులు గోవింద్‌సింగ్, కరణ్‌సింగ్, హర్‌దీప్‌సింగ్‌ను రిమాండ్‌కు బాల నేరస్తుడిని జువైనల్ హోంకు పంపారు. వారినుంచి గొలుసు, ఆటో, బైక్ స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.



# తల్లాడ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

**కారు డ్రైవర్ మృతి ముగ్గురికి గాయాలు**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం ముద్దునూరు గ్రామ సమీపంలోని గ్రీన్ ఫీల్డ్ హైవేపై శనివారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న సైడ్ రైలింగ్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ జస్వంత్ కుమార్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు వ్యక్తులు గాయపడగా, సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబ సభ్యులకు స్థానికులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# రూ. 4 లక్షల లంచం అడిగి..

**ఏసీబీకి చిక్కిన ఇన్‌స్పెక్టర్ మహేందర్**



నాంపల్లిలోని సైబర్‌క్రైమ్ బ్యూరోలో శనివారం ఏసీబీ దాడులు నిర్వహించింది. సైబర్‌నేరగాళ్ల ఆట కట్టించాల్సిన పోలీసే లంచం తీసుకుంటూ అడ్డంగా ఏసీబీ వలలో చిక్కారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బత్తుల మహేందర్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. సైబర్ మోసం కేసులో బాధితుడి కుటుంబసభ్యుల పేర్లు చేర్చకుండా ఉండేందుకు ఓ వ్యక్తిని మహేందర్ రూ.9 లక్షలు డిమాండ్ చేశారని ఏసీబీ అధికారులు తెలిపారు. బాధితుడి నుంచి ఇప్పటికే రూ.5 లక్షలు నగదు గుట్టుచప్పుడు కాకుండా తీసుకున్నారు. మిగిలిన రూ.4 లక్షల కోసం బెదిరింపులకు పాల్పడినట్లు ఏసీబీకి ఆయనపై ఫిర్యాదు అందింది. శనివారం ఇన్‌స్పెక్టర్ మహేందర్ మిగిలిన 4 లక్షల రూపాయల లంచం డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అరెస్ట్ అనంతరం మహేందర్ ఇంట్లో ఏసీబీ అధికారులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో లెక్కల్లో చూపని రూ.13 లక్షల నగదు, బంగారు ఆభరణాలు, స్థిరాస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. మహేందర్‌ను ఏసీబీ అధికారులు నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. సైబర్ నేరాలను అరికట్టే అత్యున్నత విభాగమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో ఏసీబీ రైడ్స్ జరగడంతో పోలీసుశాఖలో కలకలం మొదలైంది.

# 41 ఏళ్ల వ్యక్తికి 39 సంవత్సరాల కూతురు

**కుప్పలు కుప్పలుగా దొంగ ఓట్లు**

**రోహింగ్యాలకు సైతం ఓట్లు**

**తొలగించాలంటూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన శ్రీరాములు అందెల**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పహాడీ షరీఫ్, షహీన్ నగర్, జల్ పల్లి డివిజన్ లలో కుప్పలు కుప్పలుగా దొంగ ఓట్లు ఉన్నాయని రోహింగ్యాల ఓట్లను సైతం గుర్తించామని, కేవలం 26 బూత్ లలో 9960 ఓట్లను గుర్తించామని, గుర్తించినటువంటి దొంగ ఓట్లను తొలగించాలని కోరుతూ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డిని కలిసి వినతి పత్రం తోపాటు గుర్తించినటువంటి దొంగ ఓట్ల జాబితాను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఒక్క ఓటు రెండు మూడు సార్లు ఒకే బూత్ లో ఉన్నాయని, తండ్రికి సంబంధం లేకుండా తల్లికి సంబంధం లేకుండా 18 నుండి 25 సంవత్సరాల సింగిల్ ఓట్లు కుప్పలు కుప్పలుగా ఉన్నాయని అలాగే హిందువుల ఇండ్లపై ఆ ఇంటికి సంబంధం లేని ఒక వర్గానికి చెందిన ఓట్లు ఉన్నాయని, బాలాపూర్ లోని రాయల్ కాలనీ కి సంబంధించిన 392, 393 బూత్ లలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలకు కూడా ఓట్లు ఉన్నాయని వాటిని కూడా గుర్తించామని పేర్కొన్నారు. అన్నిటికంటే విచిత్రం తండ్రికి 41 సంవత్సరాలు ఉంటే కూతురికి 39 సంవత్సరాలు ఉండడం ఇలాంటి ఓట్లు కూడా గుర్తించామని కలెక్టర్ కి వివరించామని తెలిపారు. వచ్చేనెల 25న ఎస్ఐఆర్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ దొంగ ఓట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించి బిఎల్ఓ లతో పూర్తి విచారణ జరిపించి ఈ దొంగ ఓట్లు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ బిజెపి బిఎల్ఏ-2 అంబోజి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజమోని రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.



## చేతి వృత్తిదారుల సంస్కృతిక సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 వ తేదీన చేతి వృత్తిదారులు – తెలంగాణ సాంస్కృతి అంశంపై రాష్ట్ర సదస్సు మరియు సాంస్కృతిక సంబరాలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని, దీనికి పర్యాటక సాంస్కృతిక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు హాజరవుతారని వృత్తి సంఘాల రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గోరెంకల నర్సింహా అన్నారు. మీర్ పేట్ చౌరస్తాలో మహనీయుల విగ్రహాల వద్ద పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గోరెంకల నర్సింహా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేటికీ లక్షలాదిమంది చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారని, వీరి సంస్కృతిని ప్రతిబింబించే విధంగా శాస్త్రీయ భావజాలంతో కథలు, ఆట, పాట కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్నామన్నారు. దీనికి వివిధ జిల్లాల నుండి వృత్తి కళాకారులు హాజరై తమ కళలు ప్రదర్శిస్తారని అన్నారు. వృత్తిదారులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకోజు యాదగిరి చారి, ఇడుకోజు జగదీశ్వర్ చారి, జంపుల పవన్, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి అంత్య పుష్కరాల్లో అర్చక కుటుంబం పుణ్యస్నానం

**- ప్రజల ఆయురారోగ్యాలు, సుఖశాంతుల కోసం ప్రత్యేక ప్రార్థనలు**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** సరస్వతి అంత్య పుష్కరాల 10వ రోజు సందర్భంగా సూరారం శివాకేశవ ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ చారి కుటుంబ సభ్యులతో కలిసి కాళేశ్వరం త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. వేద మంత్రోచ్చారణల మధ్య పవిత్ర స్నానం చేసిన అనంతరం సరస్వతి నదీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, దేశ రాష్ట్రాల శాంతి, ప్రజల ఆయురారోగ్యాలు, సుభిక్షం కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చారి మాట్లాడుతూ, సరస్వతి అంత్య పుష్కరాల్లో పుణ్యస్నానం చేయడం మహాభాగ్యంగా భావిస్తున్నామని తెలిపారు. పుష్కరాలకు తరలివస్తున్న భక్తులకు ఆలయ అధికారులు కల్పిస్తున్న ఏర్పాట్లు ప్రశంసనీయమని పేర్కొన్నారు. పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతుండగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానాలు చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు.

# విత్తన అక్రమ నిల్వలపై కేసులు




మేడ్చల్, మే 30: విత్తన అక్రమాలపై మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు కేసులు నమోదయ్యాయి. అనుమతులేకుండా శీతలీకరణ గిడ్డంగిలో నిల్వ చేసిన విత్తనాలు, ఒప్పందం లేకుండా ప్రాసెసింగ్ యూనిట్‌లో తమ విత్తనాలుగా ప్యాక్ చేసి, అమ్మడానికి తీసుకొచ్చిన వేరే కంపెనీ విత్తనాలపై వ్యవసాయ అధికారుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదయ్యాయి. మండల వ్యవసాయ అధికారి మాధవరెడ్డి శనివారం వివరాలు వెల్లడించారు. మేడ్చల్ పారిశ్రామిక వాడలోని గుబ్బా శీతల గిడ్డంగిలో వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలు నిల్వ చేశారు. ఇందుకు వ్యవసాయ శాఖ అనుమతి పొందాల్సి ఉంటుంది. అలాగే శీతలగిడ్డంగి యాజమాన్యం కూడా అనుమతి పత్రాలను పరిశీలించిన తర్వాత నిల్వ చేసుకోవాల్సి ఉంటుంది. నిల్వ చేసిన కంపెనీలకు ఎలాంటి అనుమతులేకుండానే విత్తనాలు నిల్వ చేసినట్టు వచ్చిన సమాచారం మేరకు వ్యవసాయ శాఖ అధికారులు శీతల గిడ్డంగిలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 2వేల కిలోల మిర్చి, మొక్కజొన్న, వరి విత్తనాలను నిల్వ చేసినట్టు గుర్తించారు. ఈ విత్తనాలు మెగా సీడ్స్, ఎన్ఆర్ఐ, హైగ్రో, పోరేజ్, మాస్టర్ అగ్రికల్చర్, శ్రీరామ్ సీడ్స్, వారాహి, వివంటాకు కంపెనీలకు చెందిన విత్తనాలుగా తేల్చారు. నిల్వ చేసిన విత్తనాల విలువ రూ.2 కోట్లు ఉంటుందని ఏవో మాధవరెడ్డి తెలిపారు. దీంతో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. మరో ఘటనలో... ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని సమృద్ధి ప్రాసెసింగ్ యూనిట్‌లో యూలింక్ అగ్రిటెక్ పేరుతో న్యూజివీడ్ విత్తనాలను ప్యాక్ చేసి, విక్రయించడానికి సిద్ధం చేస్తున్నట్టు అధికారులకు వచ్చిన సమాచారంతో ప్రాసెసింగ్ యూనిట్‌పై దాడి చేశారు. ఈ దాడిలో న్యూజివీడ్ విత్తనాలను కొనుగోలు చేసి, తమ పేరుతో విక్రయించాలంటే అవసరమైన ఒప్పంద పత్రాలు ఉండాలి. కానీ వారి వద్ద ఎలాంటి పత్రాలు లేనట్టు అధికారులు గుర్తించారు. పేరు మార్చి విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన రూ.50 లక్షల విలువైన 30 మెట్రిక్ టన్నుల న్యూజివీడు విత్తనాలను గుర్తించి, ఆ కంపెనీపై కేసు నమోదు చేశారు.